**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ నిర్ణయము కొరకు ది.09-03-2012న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/779- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్‌ల నందలి ఈ దిగువ తెలిపిన షాపులకు లీజు కాలపరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా ముగిసినందున సదరు షాపుల లీజు కాల పరిమితి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.యం.యస్.నెం.389, తేది.24-9-2004 ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది. మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10.3% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు చేయవలసి వున్నది. సదరు షాపుల వివరములు ఈ దిగువ చూపబడినవి.

<u>Madhuranagar Shopping Complex:-</u>

| Sl No | Shop No. | Name of the Lessee | First allot-ment date | No. of years completed | Lease expiry date | Prese-nt rent Rs. | 33 1/3% rent enhan-ced | Enhanced Rent to be collected Rs. | Service Tax @ 10.3 % | Lease period to be extended |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 5 | V.Karthik | 25-3-08 | 3Y | 24-3-2011 | 534 | 178 | 712 | 73 | 25-3-2011 to 24-3-2014 |
| 2 | 9 | V.Koteswara Rao | 25-3-08 | 3Y | 24-3-2011 | 533 | 178 | 711 | 73 | 25-3-2011 to 24-3-2014 |
| 3 | 16 | V.Koteswara Rao | 25-3-08 | 3Y | 24-3-2011 | 534 | 178 | 721 | 73 | 25-3-2011 to 24-3-2014 |
| **Garimella Satyanarayana Shopping Complex:-** | | | | | | | | | | |
| 4 | FF | G.S.H.Prasada Raju | 1-5-08 | 3Y | 30-4-2011 | 10500 | 3500 | 14000 | 1442 | 1-5-2011 to 30-4-2014 |
| **Rajiv Nagar Shopping Complex:-** | | | | | | | | | | |
| 5 | 1 | K.Srinivasa Rao | 23-4-05 | 6Y | 22-4-2011 | 304 | 101 | 405 | 42 | 23-4-2011 to 22-4-2014 |
| 6 | 3 | U.Lakshmi | 21-5-03 | 8Y | 5-1-2011 | 353 | 118 | 471 | 49 | 6-1-2011 to 5-1-2014 |
| **Dammalapati Rama Rao Vegetable Market Shopping Complex:-** | | | | | | | | | | |
| 7 | 6 | D.Durga Rao | 18-5-02 | 9 | 17-5-2011 | 889 | 296 | 1185 | 122 | 15-5-2011 to 17-5-2014 |
| 8 | 19 | M.Jaya Sankar | 18-5-02 | 9 | 17-5-2011 | 889 | 296 | 1185 | 122 | 15-5-2011 to 17-5-2014 |
| **Velidendla Hanumantharaya Commercial Shopping Complex:-** | | | | | | | | | | |
| 9 | 1 | P.Lakshminarayana Reddy | 22-10-09 | 2 | 31-3-2011 | 11057 | 3685 | 14742 | 1518 | 1-4-2011 to 31-3-2014 |
| 10 | 3 | Yada Ramesh | 15-11-10 | 1 | 31-3-2011 | 4599 | 1533 | 6132 | 632 | 1-4-2011 to 31-3-2014 |
| 11 | 4 | A.Srinivasa RAo | 1-4-05 | 4 | 31-3-2011 | 4795 | 1598 | 6393 | 658 | 1-4-2011 to 31-3-2014 |
| 12 | 8 | Ch.Rama Krishna | 1-4-05 | 6 | 31-3-2011 | 5335 | 1778 | 7113 | 733 | 1-4-2011 to 31-3-2014 |
| 13 | 9 | V.Venkateswara Rao | 17-5-03 | 8 | 31-3-2011 | 5653 | 1884 | 7537 | 776 | 1-4-2011 to 31-3-2014 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 14 | 16 | Ch.Rama Murthy, K.Rangaiah and Ch.Bala Kotaiah | 1-4-05 | 6 | 31-3-2011 | 32354 | 10784 | 43138 | 4443 | 1-4-2011 to 31-3-2014 |
| 15 | 17 | Ch.V.N.Ganesh | 1-4-05 | 6 | 31-3-2011 | 16917 | 5638 | 25555 | 2323 | 1-4-2011 to 31-3-2014 |
| 16 | 21 | A.Saraswathi | 1-4-05 | 6 | 31-3-2011 | 16648 | 5549 | 22197 | 2286 | 1-4-2011 to 31-3-2014 |
| 17 | 22 | M.Harishchandra Prasad | 1-4-05 | 6 | 31-3-2011 | 19973 | 6657 | 26630 | 2743 | 1-4-2011 to 31-3-2014 |
| 18 | 31 | V.Nagabhushanam | 25-2-06 | 5 | 31-3-2011 | 3733 | 1244 | 4977 | 513 | 1-4-2011 to 31-3-2014 |

కావున పైన ఉదహరించిన షాపుల లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచగా, స్థాయీ సంఘము వారు వారి తీర్మానము నెం.392, తేది: 4-6-2011లో ఈ క్రింది విధముగా తీర్మానించినారు: "ప్రక్కనున్న ప్రయివేటు షాపుల అద్దె విలువలతో ప్రతిపాదిత అద్దె విలువ సమానమని తనిఖీచేసి సర్టిఫికెట్‌తో తదుపరి సమావేశము నందు ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించియున్నారు".

సదరు తీర్మానము ప్రకారము మధురానగర్, గరిమేళ్ళ, రాజీవ్ నగర్, దమ్మలపాటి రామారావు వెజిటబుల్ మార్కెట్ మరియు వెలిదండ్ల హనుమంతరాయ కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ప్రక్కల గల ప్రైవేట్ షాపుల అద్దె విలువలను తనిఖీ చేయగా, మధురానగర షాపింగ్ కాంప్లెక్సు ప్రక్కన గల ప్రైవేట్ షాపుల అద్దె చ.అ.నకు సరాసరి అద్దె రూ.15.24 పైసలుగా కలదు. ప్రస్తుతము నగరపాలక సంస్థ వారు రెన్యువల్ చేయు షాపుల యొక్క అద్దె విలువ చ.అ.నకు రూ.8.90 పైసలుగా కలదు, గరిమేళ్ళ సత్యానారాయణ షాపింగ్ కాంప్లెక్సు ప్రక్కన గల ప్రైవేట్ షాపుల యొక్క అద్దె చ.అ.నకు సరాసరి అద్దె రూ.16.53 పైసలుగా గలదు. ప్రస్తుతము నగరపాలక సంస్థ వారు రెన్యువల్ చేయు షాపుల యొక్క అద్దె విలువ చ.అ.నకు రూ.8.00లుగా గలదు, రాజీవ్ నగర్ షాపింగ్ కాంప్లెక్సు ప్రక్కన గల ప్రైవేట్ షాపుల యొక్క అద్దె చ.అ.నకు సరాసరి అద్దె రూ.9.00లుగా గలదు. ప్రస్తుతము నగరపాలక సంస్థ వారు రెన్యువల్ చేయు షాపుల యొక్క అద్దె విలువ చ.అ.నకు రూ.11.00లుగా గలదు, దమ్మాలపాటిరామారావు వెజిటబుల్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు ప్రక్కన గల ప్రైవేట్ షాపుల యొక్క అద్దె చ.అ.నకు సరాసరి అద్దె రూ.8.30 పైసలుగా గలదు. ప్రస్తుతము నగరపాలక సంస్థ వారు రెన్యువల్ చేయు షాపుల యొక్క అద్దె విలువ చ.అ.నకు రూ.12.58 పైసలుగా గలదు, వెలిదండ్ల హనుమంతరాయ కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్సు ప్రక్కన గల ప్రైవేట్ షాపుల యొక్క అద్దె చ.అ.నకు సరాసరి అద్దె రూ.62.50 పైసలుగా గలదు. ప్రస్తుతము నగరపాలక సంస్థ వారు రెన్యువల్ చేయు షాపుల యొక్క అద్దె విలువ చ.అ.నకు రూ.92.00లుగా గలదు.

కావున, మధురానగర్ మరియు గరిమేళ్ళ సత్యానారాయణ షాపింగ్ కాంప్లెక్సుల అద్దె ప్రైవేట్ షాపుల యొక్క అద్దె కన్నా నగరపాలక సంస్థ వారు నిర్ణయించిన అద్దె విలువలు తక్కువగా వున్నందున, మరియు మిగిలిన షాపింగ్ కాంప్లెక్సులు రాజీవ్ నగర్, దమ్మాలపాటి రామారావు మరియు వి.హెచ్.ఆర్. షాపింగ్ కాంప్లెక్సుల అద్దె విలువలు ప్రైవేటు షాపుల అద్దె కన్నా నగరపాలక సంస్థ వారు నిర్ణయించిన అద్దె విలువలు హెచ్చుగా వున్నందున, స్టాండింగ్ కమీటీ వారి తీర్మానము నెం.318, తేది.5-5-11 నందు పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందు ప్రవేశ పెట్టవలసినదిగా తీర్మానించియున్నారు.

ఈ సందర్భములో స్థాయీ సంఘము వారికి తెలియజేయునదేమనగా సదరు పై తెలిపిన వివిధ షాపింగ్ కాంప్లెక్సులు లీజుకిచ్చి ఇప్పటికి 12 సం.ములలోపు మాత్రమే అయినది. కావున సదరు పై షాపుల యొక్క లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుటకు ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను మధురానగర్, గరిమెళ్ళ సత్యానారాయణ షాపింగ్ కాంప్లెక్స్‌ల అద్దె విలువలను కూడా చుట్టు ప్రక్కల గల అద్దె విలువలతో సమానముగా వసూలు

చేయుటకుగాను మిగిలిన కాంప్లెక్సుల అద్దె విలువలు చుట్టు ప్రక్కల గల షాపుల అద్దె విలువల కంటే హెచ్చుగా వున్నందున, సదరు షాపుల అద్దె విలువలపై 33 1/3% లపై మరొక మూడు సం.ములకు రెన్యువల్ చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N2-25410/02)

2/780- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన న్యూ కె.జి మార్కెట్ మొదటి అంతస్థు నందలి ఈ దిగువ తెలిపిన షాపులకు లీజు కాలపరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా లీజుకాలము ముగిసినందున సదరు షాపుల లీజు కాలపరిమితి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.ఆర్.టి.నెం.791, తేది:01-7-2002 (గతములో ప్రభుత్వ ఉత్తర్వులు నెం.389ని సూచించుట జరిగినది. కానీ సదరు ఉత్తర్వులను రద్దుపరచుచూ జి.ఓ.నెం.800, తేది.14-09-2005ను ప్రభుత్వము వారు జారీ చేయుట జరిగినది. కావున జి.ఓ.ఆర్.టి నెం.535 మరియు 791లను పరిగణలోనికి తీసుకొనవలసియున్నది). ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దె పై 33 1/3% చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు చేయవలసియున్నది. న్యూ కె.జి మార్కెట్ మొదటి అంతస్థు నిర్మాణము 2004లో పూర్తి కాబడినది. కావున సదరు కాంప్లెక్సులోని ఈ క్రింది తెలిపిన లీజుదారులకు 12 సం.ల లీజుకాలపరిమితి మించియుండ లేదు.

| S.L No | Shop No | Arear in Sq.ft | NAME OF THE LESSEE | Date of first allotment | No.of years completed | LEASE EXPIRY DATE | PRESENT RENT Rs. | 33 1/3% RENT ENHANCED | RENT TO BE COLLECTED Rs. | SERVICE TAX @ 10.3% | LEASE PERIOD EXTENDED |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | FF78 | 91.98 | THIRUMALASETTY NAGESWARA RAO | 3-9-08 | 3 | 2-9-11 | 848 | 283 | 1131 | 116 | 3-9-2011 to 2-9-2014 |
| 2 | FF133 | 98.72 | ALLADI NAVANEETH | 30-9-08 | 3 | 29-9-2011 | 248 | 83 | 331 | 34 | 30-9-2011 to 29-9-2014 |
| 3 | FF180 | 98.72 | KANURI BHASKARA RAO | 30-9-08 | 3 | 29-9-2011 | 658 | 219 | 877 | 90 | 30-9-2011 to 29-9-2014 |
| 4 | FF47 | 96.07 | KOPPURAVURI SIVA ANJANEYULU | 30-9-08 | 3 | 29-9-2011 | 655 | 218 | 873 | 90 | 30-9-2011 to 29-9-2014 |
| 5 | FF5 | 96.07 | TADUVAI KISHORE | 30-9-08 | 3 | 29-9-2011 | 672 | 224 | 896 | 92 | 30-9-2011 to 29-9-2014 |
| 6 | FF79 | 91.98 | ANNAVARAPU VENKATA SRINIVASARAO | 30-9-08 | 3 | 29-9-2011 | 605 | 202 | 807 | 83 | 30-9-2011 to 29-9-2014 |
| 7 | FF80 | 91.98 | ANNAVARAPU VENKATA SRINIVASARAO | 30-9-08 | 3 | 29-9-2011 | 605 | 202 | 807 | 83 | 30-9-2011 to 29-9-2014 |
| 8 | FF185 | 104.29 | S.SURESH BABU | 22-10-08 | 3 | 21-10-2011 | 260 | 87 | 347 | 36 | 22-10-11 to 21-10-14 |
| 9 | FF62 | 98.12 | V.J.V.S PRAKASH | 29-11-08 | 3 | 28-11-2011 | 980 | 327 | 1307 | 135 | 29-11-11 to 28-11-14 |
| 10 | FF33 | 91.98 | SK.FATHIMA | 6-12-08 | 3 | 5-12-2011 | 213 | 71 | 284 | 29 | 6-12-2011 to 5-12-2014 |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 11 | FF71 | 91.98 | ATEEQ AHMAD | 6-12-08 | 3 | 5-12-2011 | 915 | 305 | 1220 | 126 | 6-12-2011 to 5-12-2014 |
| 12 | FF72 | 91.98 | KOMMU SRIRAMA MURTHY | 6-12-08 | 3 | 5-12-2011 | 915 | 305 | 1220 | 126 | 6-12-2011 to 5-12-2014 |
| 13 | FBL4 | 580.95 | NANNABATHUNI LALITHAKUMARI | 10-12-08 | 3 | 9-12-2011 | 4060 | 1353 | 5413 | 558 | 10-12-11 to 9-12-14 |
| 14 | FF81 | 136.95 | GALI VIJAYA KUMAR | 17-12-08 | 3 | 16-12-2011 | 343 | 114 | 457 | 47 | 17-12-11 to 16-12-14 |
| 15 | FF67 | 98.12 | R.PAVAN KUMAR | 27-12-08 | 3 | 26-12-2011 | 904 | 301 | 1205 | 124 | 27-12-11 to 26-12-14 |

సదరు పై తెలిపిన షాపులను 2008 సంవత్సరములో మొదటి సారిగా లీజుకు కేటాయించబడినందున, 2011లో మొదటి లీజుకాలము 3 సం.లు పూర్తి అయినది. వీరికి ప్రభుత్వ ఉత్తర్వుల నెం.791, తేది.01-07-2002 ప్రకారము మరియొక 9సం.ల వరకు లీజు పొడిగించు అవకాశము కలదు.

ప్రస్తుతము స్థాయీ సంఘము వారు ప్రక్కనున్న ప్రైవేటు షాపుల అద్దె విలువలతో ప్రతిపాధిత అద్దె విలువ సమానమని తనిఖీ చేసి సర్టిఫికేట్ తో పెట్టవలసినదిగా గతములో తీర్మానించియున్నారు. సదరు కాంప్లెక్సునకు చుట్టు ప్రక్కల గల షాపుల సరాసరి అద్దె ప్రాతిపదికగా తీసుకున్నచో చ.అ. నకు రూ.17.38పైసలుగా కలదు. ప్రస్తుతము లీజు రెన్యూవల్స్ చేయవలసిన షాపులకు 33 1/3% చొప్పున పెంపుదల చేసిన యెడల సరాసరి అద్దె రూ.9.50 పైసలుగా గలదు. దాని ప్రకారము చుట్టు పక్కల అద్దె విలువ కన్నా ఈ షాపుల యొక్క అద్దె తక్కువగా కలదు. యస్.సి., యస్.టి కేటగిరి లీజుదారులకు చ.అ.నకు రూ.2.50పైసలు చొప్పున మాత్రమే వసూలు చేయబడుచున్నది. స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.437, తేది.04-08-2011నందు ఇదే మార్కెట్‌లోని 115 షాపులకు ప్రస్తుత అద్దె పై 33 1/3% అద్దె పెంపుదలతో లీజుకాలమును పొడిగించి యున్నారు. కావున అదే విధముగా మిగిలిన షాపుల వారికి కూడా అద్దె పెంపుదల చేయవలసియున్నది.

పై తెలిపిన సమాచారము మేరకు న్యూ కె.జి మార్కెట్ మొదటి అంతస్థులో పైన తెలిపిన షాపులకు లీజుకాలపరిమితి ముగిసినందున మరియొక మూడు సం.ల కాలమునకు 33 1/3 % చొప్పున అద్దె పెంపుదలతో లీజు పొడిగింపు చేయుచూ, తదుపరి కాలమునకు మార్కెట్ విలువ ఆదారముగా అద్దె పెంపుదల చేసి లీజు పొడిగింపు చేయుబడునను షరతుతో వారికి లీజు కాలమును పొడిగించుటకు గాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరగా స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.611, తేది.05-01-2012 నందు ఆఫీసు వారి సూచనలోని ప్రక్కనున్న ప్రైవేటు షాపుల అద్దె విలువ రూ.17.38 పై.గా ఉండగా ప్రస్తుత ప్రతిపాదిత షాపుల అద్దె విలువ రూ.9.50 పై.గా లీజుకిచ్చుటకు గల కారణములతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించియున్నారు. అందుపై ఈ క్రింది సమాచారము సమర్పించడమైనది.

మార్కెట్ విలువతో సమానముగా పెంచవలసి వచ్చినచో, సదరు షాపులకు మొదటిసారి లీజుకు కేటాయించినప్పుడు లీజు అగ్రిమెంటు నందు ప్రతి మూడు సం.లకు అద్దెను 33 1/3% పెంపుదల చేయబడునని షరతులందు పేర్కొనబడినది. మరియు జి.ఓ.ఆర్.టి.నెం.791 నందు 33 1/3% పెంపుదల చేయవలదినదిగా ఉన్నది. మార్కెట్ విలువ ఆదారంగా పెంపుదల చేయమని సదరు గవర్నమెంటు ఉత్తర్వులందు సూచించబడియుండలేదు. కానీ ఇటీవల ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్ నెం.120, తేది.31-3-2011న జారీచేయబడిన ఉత్తర్వులలో 33 1/3% గానీ లేదా ఆయా ప్రాంతములో గల మార్కెట్ విలువలలో ఏది ఎక్కువ ఆయితే దాని ఆధారముగా అద్దె పెంపుదల చేయవలసినదిగా సూచించియున్నారు. ఈ సమాచారము ననుసరించి ఇదే మార్కెట్‌లోని 115 షాపులకు గతములో స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.437, తేది.04-08-2011 నందు 33 1/3% మాత్రమే అద్దె పెంపుదలతో లీజు పొడిగింపు చేయుట జరిగినది. మరల అదే

మార్కెట్ లోని ఇతర లీజుదారులకు కూడా 33 1/3% మాత్రమే అద్దె పెంపుదల చేయనియెడల వారు కోర్టులను ఆశ్రయించు అవకాశము కలదు. మరియు చుట్టుప్రక్కల గల అద్దె వివరములు సేకరించినప్పుడు ఈ క్రింది తెలిపిన విధముగా మెడికల్ & ఫ్యాన్సీ స్టోర్స్, రెడీమేడ్ డ్రస్సెస్, హోటల్ మొదలగు వాటి అద్దె వివరములు సేకరించుట జరిగినది.

**న్యూ కె.జి మార్కెట్ & పాత కె.జి.మార్కెట్:-**

| డోర్ నెం. | షాపు పేరు | కొలతలు చ.అ | అద్దె రూ. | చ.అ అద్దె రూ. |
|---|---|---|---|---|
| 23-15-95 | సాయిరాం మెడికల్ & ఫ్యాన్సీ స్టోర్సు (కాంప్లెక్సు నకు తూర్పు వైపున గల షాపు) | 10x12=120 | 1,000/- | 8.30 |
| 11-1-11 | రాజు రాణి డ్రసెస్స్ (ఉత్తరం వైపు) | 112 | 2,300/- | 20.53 |
| 11-62-137 | సాహారా హోటల్ (దక్షిణ వైపు) | 150 | 3,500/- | 23.33 |
| | | | | 52.16 |

పై కాంప్లెక్సునకు తూర్పు వైపున ఆర్.టి.సి బస్ సిటీ బస్ స్టాప్ కలదు. అందువలన అద్దె పరిగణలోనికి తీసుకొనియుండలేదు.

పై కాంప్లెక్సునకు గల చుట్టు ప్రక్కల షాపుల అద్దె లెక్కించగా సరాసరి అద్దె చ.అ నకు రూ.17.38పైలు గా కలదు.

ప్రస్తుతము రెన్యూవల్ చేయవలసిన షాపులన్నియూ కాంప్లెక్సు యొక్క లోపలి భాగములో మొదటి అంతస్థులో కలవు. అద్దె విలువలు షాపుల యొక్క Locational Advantage ననుసరించి కూడా నిర్ణయించబడును. కావున మెయిన్ రోడ్డు ముఖముగా గల ప్రైవేటు సంస్థల అద్దె విలువతో సమానముగా లోపలి భాగములో మొదటి అంతస్థులో గల షాపుల అద్దెలను పెంచిన యెడల లీజుదారులతో న్యాయపరమైన వివాదములను ఎదుర్కొనవలసియుండును.

పై తెలిపిన సమాచారము మేరకు న్యూ కె.జి మార్కెట్ మొదటి అంతస్థులో పైన తెలిపిన షాపులకు లీజు కాలపరిమితి ముగిసినందున మరియొక మూడు సం.ముల కాలమునకు చ.అ.నకు రూ.12/-లు చొప్పున అద్దె పెంపుదలతో లీజు పొడిగింపు చేయుచూ వారికి లీజు కాలమును పొడిగించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N1-139704/2009)

3/781- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్‌ల నందలి ఈ దిగువ తెలిపిన షాపులకు లీజు కాలపరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా ముగిసినందున సదరు షాపుల లీజుకాల పరిమితి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.ఆర్.టి.నెం.791, తేది:01-7-2002 (గతములో ప్రభుత్వ ఉత్తర్వులు నెం.389ని సూచించుట జరిగినది. కానీ సదరు ఉత్తర్వులను రద్దుపరచుచూ జి.ఓ.నెం.800, తేది.14-09-2005ను ప్రభుత్వము వారు జారీ చేయుట జరిగినది. కావున జి.ఓ.ఆర్.టి నెం.535 మరియు 791లను పరిగణలోనికి తీసుకొనవలసియున్నది) ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది. మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10.3% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు

చేయవలసి వున్నది. సదరు షాపుల వివరములు ఈ దిగువ చూపబడినవి.

| SNo | Shop No. | Plint area | Name of the Lessee | First allotment date | Lease expiry date | No. of years of lease completed | Present rent Rs. | 33 1/3% rent enhanced | Enhanced Rent to be collected Rs. | Service Tax @ 10.3 % | Lease period to be extended |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **Azith Singhnagar M.K Baig Shopping Complex:-** | | | | | | | | | | | |
| 1 | 3 | 60 | Ch.Prameela | 30-9-2007 | 29-9-2011 | 4 | 267 | 89 | 356 | 37 | 30-9-2011 to 29-9-2014 |
| **Singhnagar Stadium Shopping Complex:-** | | | | | | | | | | | |
| 2 | 2 | 56.98 | K.Rama Lakshmi | 1-12-2005 | 30-11-2011 | 6 | 592 | 197 | 789 | 81 | 1-12-2011 to 30-11-2014 |
| 3 | 3 | 56.98 | M.Eswara Rao | 28-10-05 | 27-10-2011 | 6 | 593 | 198 | 791 | 81 | 28-10-2011 to 27-10-2014 |
| 4 | 4 | 56.98 | G.Venkateswara rao | 28-10-05 | 27-10-2011 | 6 | 593 | 198 | 791 | 81 | 28-10-2011 to 27-10-2014 |
| 5 | 5 | 56.98 | G.Siva Parvathi | 23-8-2005 | 22-8-2011 | 6 | 593 | 198 | 791 | 81 | 23-8-2011 to 22-8-2014 |
| 6 | 6 | 56.98 | T.Eswaramma | 1-12-2003 | 30-11-2011 | 8 | 592 | 197 | 789 | 81 | 1-12-2011 to 30-11-2014 |
| 7 | 7 | 56.98 | N.Durga Reddy | 9-9-2003 | 8-9-2011 | 8 | 592 | 197 | 789 | 81 | 9-9-2011 to 8-9-2014 |
| 8 | 8 | 56.98 | R.V.Gopala Rao | 10-8-2005 | 9-8-2011 | 6 | 593 | 198 | 791 | 81 | 10-8-2011 to 9-8-2014 |
| 9 | 9 | 56.98 | B.Soma Raju | 9-9-2005 | 8-9-2011 | 6 | 593 | 198 | 791 | 81 | 9-9-2011 to 8-9-2014 |
| 10 | 10 | 56.98 | B.Veera Babu | 9-9-2005 | 8-9-2011 | 6 | 593 | 198 | 791 | 81 | 9-9-2011 to 8-9-2014 |
| 11 | 13 | 56.98 | Sk.Ibrahim | 23-8-2005 | 22-8-2011 | 6 | 593 | 198 | 791 | 81 | 23-8-2011 to 22-8-2014 |
| 12 | 12 | 56.98 | P.Veera Swamy | 10-8-2005 | 9-8-2011 | 6 | 592 | 197 | 789 | 81 | 10-8-2011 to 9-8-2014 |
| 13 | 18 | 56.98 | P.Rathnam | 23-8-2005 | 22-8-2011 | 6 | 593 | 198 | 791 | 81 | 23-8-2011 to 22-8-2014 |
| 14 | 19 | 56.98 | A.Lakshmi | 10-8-2002 | 9-8-2011 | 9 | 592 | 197 | 789 | 81 | 10-8-2011 to 9-8-2014 |
| 15 | 20 | 56.98 | G.Praksh | 28-10-2002 | 27-10-2011 | 9 | 592 | 197 | 789 | 81 | 28-10-2011 to 27-10-2014 |
| **Madhuranagar Shopping Complex:-** | | | | | | | | | | | |
| 17 | 20 | 80 | A.Seetharamaiah | 9-8-2004 | 8-8-2011 | 7 | 533 | 178 | 711 | 73 | 9-8-2011 to 8-8-2014 |
| 18 | 24 | 80 | Sk.Jeelany | 9-8-2005 | 17-12-2011 | 6 | 533 | 178 | 711 | 73 | 9-8-2011 to 8-8-2014 |
| **Rajagopalachari Market Complex :-** | | | | | | | | | | | |
| 22 | D1 | 52.5 | Om Namasivaya | 1-1-2009 | 31-12-11 | 3 | 850 | 253 | 1133 | 117 | 1-1-2012 to 31-12-2013 |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **Dr.Dammalapati Vegetable Market:-** | | | | | | | | | | | |
| 23 | 3 | 94.22 | N.Srinivasa Rao | 24-6-05 | 23-6-2011 | 6 | 889 | 296 | 1185 | 122 | 24-6-2011 to 23-6-2014 |
| 24 | 6 | 94.22 | D.Durga Rao | 18-5-02 | 17-5-2011 | 9 | 889 | 296 | 1185 | 122 | 18-5-2011 to 17-5-2014 |
| 25 | 7 | 94.22 | B.Vijay Kumar | 1-7-2008 | 30-6-2011 | 3 | 650 | 217 | 867 | 89 | 1-7-2011 to 30-6-2014 |
| 26 | 10 | 94.22 | P.Govinda Rajulu | 4-7-2002 | 3-7-2011 | 9 | 889 | 296 | 1185 | 122 | 4-7-2011 to 3-7-2014 |
| 27 | 11 | 94.22 | Sk.Abdul Basha | 1-7-2008 | 30-6-2011 | 3 | 650 | 217 | 867 | 89 | 1-7-2011 to 30-6-2014 |
| 28 | 12 | 94.22 | P.Sanny Babu | 23-12 -05 | 22-12-11 | 6 | 667 | 222 | 889 | 92 | 23-12-2011 to 22-12-2014 |
| 29 | 16 | 94.22 | M.Sudhakar | 23-12 -08 | 22-12-11 | 3 | 667 | 222 | 889 | 92 | 23-12-2011 to 22-12-2014 |
| 30 | 19 | 94.22 | M.Jaya Sekhar | 18-5 -02 | 17-5-2011 | 9 | 889 | 296 | 1185 | 122 | 18-5-2011 to 17-5-2014 |
| 31 | 22 | 94.22 | S.Govinda Rajulu | 29-6 -02 | 28-6-2011 | 9 | 889 | 296 | 1185 | 122 | 29-6-2011 to 28-6-2014 |
| **Rajiv Nagar Shopping Complex:-** | | | | | | | | | | | |
| 32 | 11 | 42.6 | Y.Allu Reddy | 1-7-2003 | 30-6-2011 | 8 | 304 | 101 | 405 | 41 | 1-7-2011 to 30-06-2014 |

పై షాపింగ్ కాంప్లెక్సుల యొక్క చుట్టుప్రక్కల గల ప్రైవేటు షాపుల అద్దె చ.అ.నకు విలువలను తనిఖీ చేసి ప్రస్తుతము నగరపాలక సంస్థ రెన్యూవల్ చేయు పై షాపింగ్ కాంప్లెక్సులోని షాపుల యొక్క అద్దె విలువ చ.అ.నకు గల విలువలను ఈ క్రింది పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపింగ్ కాంప్లెక్సు పేరు | నగరపాలక సంస్థ లోని షాపుల అద్దె విలువ చ.అ.నకు రూ. | ప్రైవేటు షాపుల అద్దె విలువ చ.అ.నకు రూ. |
|---|---|---|---|
| 1 | సింగ్‌నగర్ మరియు అజిత్ సింగ్ నగర్ షాపింగ్ కాంప్లెక్సు | 12.10పై | 9.80పై |
| 2 | మధురానగర్ షాపింగ్ కాంప్లెక్సు | 12.00 | 15.24పై |
| 3 | రాజగోపాలచారీ కాంప్లెక్సు | 21.58పై | 27.85పై |
| 4 | దమ్మాలపాటి రామారావు షాపింగ్ కాంప్లెక్సు | 9.50పై | 12.58పై |
| 5 | రాజీవ్ నగర్ షాపింగ్ కాంప్లెక్సు | 9.00 | 9.00 |

నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్సులోని అజిత్ సింగ్ నగర్ షాపింగ్ కాంప్లెక్సు మరియు సింగ్ నగర్ షాపింగ్ కాంప్లెక్సు షాపుల అద్దె (చ.అ.కు) విలువలు ప్రైవేటు షాపుల అద్దె విలువల (చ.అ.కు) కన్నా హెచ్చుగా ఉన్నది. మరియు మధురానగర్, రాజగోపాలచారి మార్కెట్, దమ్మాలపాటి రామారావు షాపింగ్ కాంప్లెక్సు మరియు రాజీవ్ నగర్ షాపింగ్ కాంప్లెక్సుల అద్దె (చ.అ నకు) విలువలు ప్రైవేటు షాపుల అద్దె విలువల (చ.అ.కు) కన్నా తక్కువగా ఉన్నది. సదరు పై షాపింగ్ కాంప్లెక్సులోని షాపులు లీజుకిచ్చి ఇప్పటికి 12సం.ల లోపు మాత్రమే అయినది. కావున సదరు పై షాపుల యొక్క లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుటకు ప్రస్తుతము

చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము కానీ మార్కెట్ ఆధారిత అద్దె విలువల ప్రకారము గానీ పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N2-25410/02)

4/782- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన శ్రీ కృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్సు నందలి ఈ దిగువ తెలిపిన షాపులకు లీజు కాలపరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా ముగిసినందున సదరు షాపుల లీజు కాల పరిమితి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.ఆర్.టి. నెం.791, తేది:01-7-2002 (గతములో ప్రభుత్వ ఉత్తర్వులు నెం.389ని సూచించుట జరిగినది. కానీ సదరు ఉత్తర్వులను రద్దుపరచుచూ జి.ఓ.నెం.800, తేది.14-09-2005ను ప్రభుత్వము వారు జారీ చేయుట జరిగినది. కావున జి.ఓ.ఆర్.టి నెం.535 మరియు 791లను పరిగణలోనికి తీసుకొనవలసియున్నది) మరియు G.O.Ms. No.120, dt.31-05-2011 ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున లేదా మార్కెట్ విలువలలో ఏది ఎక్కువైనచో వాటి అద్దెను పెంపుదల చేయవలసివున్నది. మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10.3% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు చేయవలసి వున్నది. సదరు షాపుల వివరములు ఈ దిగువ చూపబడినవి.

**Sri Krishnadevaraya Shopping Complex:-**

| S No | Shop No. | Plinth area Sq.ft | Name of the Lessee | First allotment date | No of years completed | Lease expiry date | Present rent Rs. | Rent Enhancement @ Rs.40.29 per Sq.ft. | Service Tax @ 10.3% | Lease period to be extended |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | FF21 | 115.64 | Y.V.Kishore | 1-5-08 | 3Y | 30-4-11 | 1160 | 4659 | 480 | 1-5-11 to 30-4-14 |
| 2 | FF1 | 152.88 | Md.Yusaf | 1-1-09 | 3Y | 31-12-11 | 1530 | 6160 | 635 | 1-1-2012 to 31-12-2014 |
| 3 | FF2 | 152.88 | Md.Yusaf | 1-1-09 | 3Y | 31-12-11 | 1530 | 6160 | 635 | 1-1-2012 to 31-12-2014 |
| 4 | FF5 | 152.88 | V.Venkata Rao | 1-1-09 | 3Y | 31-12-11 | 1530 | 6160 | 635 | 1-1-2012 to 31-12-2014 |
| 5 | FF8 | 116.62 | P.Babu Rao | 1-1-09 | 3Y | 31-12-11 | 580 | 4698 | 484 | 1-1-2012 to 31-12-2014 |
| 6 | FF14 | 115.64 | A.Jayamma | 1-1-09 | 3Y | 31-12-11 | 1160 | 4659 | 480 | 1-1-2012 to 31-12-2014 |
| 7 | SF18 | 115.64 | B.Narayana raju | 1-1-09 | 3Y | 31-12-11 | 1150 | 4659 | 480 | 1-1-2012 to 31-12-2014 |

కావున పైన ఉదహరించిన షాపుల లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచగా, స్థాయీ సంఘము వారు వారి తీర్మానము నెం.392, తేది: 4-6-2011లో ఈ క్రింది విధముగా తీర్మానించినారు: "ప్రక్కనున్న ప్రయివేటు షాపుల అద్దె విలువలతో ప్రతిపాదిత అద్దె విలువ సమానమని తనిఖీచేసి సర్టిఫికెట్‌తో తదుపరి సమావేశము నందు ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించియున్నారు". సదరు తీర్మానము ప్రకారము చుట్టు ప్రక్కల గల షాపుల అద్దె విలువలను పరిశీలించగా నగరపాలక సంస్థ వారి షాపుల అద్దెతో

పోల్చగా ఈ క్రింది విధముగా గలవు.

| వ నెం. | షాపింగ్ కాంప్లెక్సు పేరు | నగరపాలక సంస్థ లోని షాపుల అద్దె విలువ చ.అ.నకు రూ. | ప్రైవేటు షాపుల అద్దె విలువ చ.అ.నకు రూ. |
|---|---|---|---|
| 1 | శ్రీకృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్సు | 40 | 40.29 |

ఈ సందర్భములో స్థాయీ సంఘము వారికి తెలియజేయునదేమనగా సదరు షాపులు లీజుకిచ్చి ఇప్పటికి 12 సం.ల లోపు మాత్రమే అయినది. కావున సదరు పై షాపుల యొక్క లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుటకు మరియు ప్రస్తుతము చెల్లించుచున్న అద్దె విలువలను చ.అ.నకు గల రూ.40/-ల నుండి రూ.40.29లకు పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (N4-113582/11)

5/783- విజయవాడ నగరమునందు ముఖ్యముగా మురికివాడలలో నివసించుచున్న మరియు బలహీన వర్గముల వారికి ఉచితముగా వైద్య మరియు ఆరోగ్య సౌకర్యములు కల్పించుటకుగాను ఈ క్రింద తెలుపబడిన వివిధ స్థాయిలలో వైద్య సౌకర్యములు కల్పించుచున్నాము :

| వరుస నెం. | వైద్య ఆరోగ్య కేంద్రము | సంఖ్య | పరిపాలన వ్యవస్థ | సేవా స్వభావము | వివరములు |
|---|---|---|---|---|---|
| 1 | పట్టణ ఆరోగ్య కేంద్రములు | 22 | స్వచ్ఛంధ సేవా సంస్థలు | ప్రాధమిక ఆరోగ్య కేంద్రము | యాక్టివ్ సర్వేలెన్స్, జ్వరములు సర్వే, కమ్యూనిటీ చికిత్స |
| 2 | మాతా శిశు సంరక్షణా కేంద్రములు | 2 | కాంట్రాక్ట్ పద్ధతిలో | మాతా శిశు సంరక్షణ | గర్భిణి మరియు ప్రసూతి సేవలు |
| 3 | రిఫరల్ ఆసుపత్రులు | 3 | కాంట్రాక్ట్ పద్ధతిలో | ఆసుపత్రులలో ఇన్‌పేషంట్ కేర్ | జ్వరముల అడ్మిషన్‌లు అనగా మలేరియా, డెంగ్యూ మరియు వైరల్ జ్వరములు, వైద్యము మరియు లేబరేటరీ పరీక్షలు |

పట్టణ ఆరోగ్య కేంద్రములకు కౌన్సిల్ రిజల్యూషన్ నెం.329, తేది.28.12.2007 ప్రకారము జీతములను ప్రస్తుతము జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుట జరుగుచున్నది. మాతా శిశు సంరక్షణ కేంద్రములు మరియు రిఫరల్ ఆసుపత్రులయందు పనిచేయుచున్న సిబ్బందికి స్థాయీ సంఘ వారి తీర్మానము నెం.234, తేది.4.3.2011 ప్రకారము కాంట్రాక్ట్ కాలమును ది.01.01.2011 నుండి ఒక సంవత్సరముపాటు పొడిగించటమైనది. మరియు సదరు తీర్మానము నందు జి.ఓ.యం.ఎస్. నెం.94, ది.28.04.2010, ఆంధ్రప్రదేశ్ హెల్త్ మెడికల్ & ఫ్యామిలి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, జి.ఓ.యం.ఎస్. నెం.217, ది.26.02.2001, ఆంధ్రప్రదేశ్ హెల్త్ మెడికల్ & ఫ్యామిలి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ మరియు ఎ.పి.వి.వి.పి, ఉద్యోగుల సమాచారము, ట్రామా కేర్ ఇన్‌స్టిట్యూషన్స్, వైద్య ఆరోగ్య మరియు మరియొక సేవలు (కాంట్రాక్ట్ నియామకము) నోటిఫికేషన్ నెం.02/2009, తేది.06.06.2009 ప్రకారము నెలవారి జీతములు చెల్లించుట జరుగుచున్నట్లు గాను

సదరు స్థాయి సంఘము వారి తీర్మానము తరువాత వారికి ఎదురుగా తెల్పిన తేదీల నుండి కాంట్రాక్ట్ బెసిస్‌పై సిబ్బందిని తీసుకొనడమైనది :

| క్రమ సంఖ్య | కాంట్రాక్ట్ డాక్టరు పేరు | హోదా | నెలకు రెమ్యూనరేషన్ | విధులలోనికి చేరిన తేది | ది 31.12.2011 వరకు చెల్లించిన రెమ్యూనరేషన్ (Including E.S.I 4.75% & 13.6%) |
|---|---|---|---|---|---|
| 1 | డా.బెజవాడ అనసూయా దేవి | గైనకాలజిస్టు | రూ. 30,000/- | 16.05.2011 | 2,25,484/- |
| 2 | డా.కమల్ చంద్రిక జంపనా | గైనకాలజిస్టు | రూ. 25,000/- | 27.07.2011 | 1,29,032/- |

మొత్తము రూ.3,54,516/-

మరియు జి.ఓ.ఆర్.టి నెం.333, ది.07.03.2011 ప్రకారము కనీస వేతనము రూ.6,700/-లు చెల్లించవలసియున్నది. పట్టణ ఆరోగ్య కేంద్రములలో మాతా శిశు సంరక్షణా కేంద్రములలో మరియు రిఫరల్ హాస్పటల్స్ నందు పని చేయుచూ క్రింది వారికి కనీస వేతనమును అందు ఇ యస్.ఐ మరియు ఇ.పి.ఎఫ్ చెల్లించిన యెడల ఈ క్రింద తెల్పిన ఖర్చు అగును.

| వరుస నెం. | వైద్య ఆరోగ్య కేంద్రము | ప్రస్తుతము ఉన్న జీతము సంవత్సరమునకు రూ. | జీతము పెంపుదల ఖర్చు సంవత్సరమునకు రూ. |
|---|---|---|---|
| 1 | పట్టణ ఆరోగ్య కేంద్రములు | 91,44,000/- | 1,44,15,100/- |
| 2 | మాతా శిశు సంరక్షణా కేంద్రములు | 10,45,200/- | 13,98,900/- |
| 3 | రిఫరల్ ఆసుపత్రులు | 17,42,400/- | 22,38,300/- |
| | మొత్తము | 1,19,31,600/- | 1,80,52,300/- |

పై సమాచారమును స్థాయీ సంఘము వారి ముందు ఉంచుచూ పైన తెల్పిన పెంచబడిన జీతములను ఇచ్చుటకు మరియు రిఫరల్ ఆసుపత్రులు, మాతా శిశు సంరక్షణ కేంద్రములనందు పనిచేయుచున్న వైద్యులు, సిబ్బంది కాంట్రాక్టను ది.01.01.2012 నుండి ది.31.12.2012 వరకు పొడిగించుటకు అనుమతిని మరియు పైన తెల్పిన ఇద్దరు డాక్టర్స్‌ను అత్యవసర పరిస్థితులలో కాంట్రాక్ట్ పద్ధతిపై తీసుకొని వారి పేర్లకు ఎదురుగా తెల్పిన విధముగా వారికి రెమ్యూనరేషన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల బడ్జెట్ నుండి రూ.3,54,516/-లు చెల్లించిన ఆఫీసు వారి చర్యను ర్యాటిఫికేషన్ చేయవలసినదిగాను స్థాయీ సంఘము వారిని కొరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవటమైనది. (Rc.F1 - 108074 / 2011)

6/784- ఇందిరా గాంధీ నగరపాలక సంస్థ వారి స్టేడియం నందు ప్రతి రోజూ ఉదయం మరియు సాయంత్రం నందు షుమారు 900 మంది వ్యాయామము కొరకు నడచుటకుగాను వచ్చుచున్నారు. వీరికిగాను నగరపాలక సంస్థ వారు ప్రత్యేకముగా వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసినారు. మరియు రాత్రి సమయము నందు కూడా నడచుటకుగాను ప్రత్యేక విద్యుత్ ల్యాంపులను ఏర్పాటు చేసినారు.

స్టేడియం నందలి వాకింగ్ ట్రాక్‌ను ప్రతిరోజూ శుభ్రపరచుటకు, మరుగుదొడ్లు శుభ్రపరచుటకు మరియు విద్యుత్ ల్యాంపులకుగాను నగరపాలక సంస్థ వారికి కొంత వ్యయము అగుచున్నది.

కావున, స్టేడియం నందు నడక కొరకు వచ్చు వారి నుండి నెలవారీ కొంత ప్రవేశ రుసుము వసూలు చేయుటకుగాను నిర్ణయించి అందుకు అనుగుణముగా ఈ క్రింది పేర్కొనిన రేట్లు నిర్ణయించడమైనది. తద్వారా ట్రాకు నిర్వహణ కొరకు సదరు మొత్తము వినియోగించుటకు అవకాశము గలదు.

రుసుములు :

1) నెలకు రూ.50/-లు ఒక్కొక్కరికి

2) 6 నెలలకు రూ.250/-లు ఒక్కొక్కరికి (తగ్గింపు రూ.50/-లు)

3) సంవత్సరమునకు రూ.500/-లు ఒక్కొక్కరికి (తగ్గింపు రూ.100/-లు)

పై తెలిపిన విధముగా ఇందిరా గాంధి నగరపాలక సంస్థ వారి స్టేడియం నందు ప్రతి రోజూ నడక కొరకు వచ్చు వాకర్సు నుండి పైన పేర్కొనిన వివరముల ప్రకారము కొంత రుసుము వసూలు చేయుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి. డి.యస్.105524 / 2012)

7/785- విజయవాడ నగరములో ప్రబలుతున్న అంటు వ్యాధులు మరియు జ్వరాల దృష్ట్యాను మరియు నగరపాలక సంస్థలో బయాలజిస్టు పోస్టు చాలా కాలము నుండి ఖాళీగా వున్నందు వలన మరియు బయాలజిస్టు పోస్టును భర్తీ చేయుటకు ఆలస్యము అగుచున్న దృష్ట్యాను నగరములో దోమల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకొనుటకు బయాలజిస్టు అత్యంత ముఖ్యమైనందువలన అనుభవము కలిగిన రిటైరు అయిన బయాలజిస్టు శ్రీ పి.వి.రామారావు, రిటైర్డు డిస్ట్రిక్ట్ మలేరియా ఆఫీసర్ గారిని కాంట్రాక్ట్ పద్ధతిలో నెలకు రూ.25,000/- ఫిక్స్‌డ్ రెమ్యూనరేషన్ చెల్లించు ప్రాతిపదికన ప్రప్రధముగా 89 రోజుల కాలమునకు స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.441, ది.04.08.2011 నందు మంజూరు చేయబడినదనియూ ఆ తదుపరి సదరు కాంట్రాక్టు కాలము మరియొక 89 రోజులు అనగా ది.2-11-2011 నుండి ది.29-01-2012 వరకు నెలకు రూ.25,000/- ఫిక్స్‌డ్ రెమ్యూనరేషన్ చెల్లించు ప్రాతిపదికన స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.620, తేది.5-1-2012 ఆమోదించుచూ సదరు శ్రీ పి.వి.రామారావు, రిటైర్డు డిస్ట్రిక్ట్ మలేరియా ఆఫీసర్ వారికి ప్రభుత్వం వారిచే చెల్లించుచున్న పెన్షను మరియు ప్రస్తుత ప్రతిపాదనలోని రెమ్యూనరేషన్ రూ.25,000/- కలిపి చివరగా చెల్లించిన వేతనము కంటే తక్కువగా ఉన్నదీ లేనిదీ పరిశీలించవలసినదిగా కోరినందున సదరు విషయములో తెలియజేయునది ఏమనగా శ్రీ పి.వి.రామారావు గారు బయాలజిస్టుగా పనిచేయుచూ ది.30-4-2009 పదవీ విరమణ చేసియున్నారని మరియు రిటైర్‌మెంటు తేది నాటికి వారి మూల వేతనము రూ.43,630/- మరియు ఇతర అలవెన్సులు కలిపి రూ.54,817/-లు పొందియున్నారు. ప్రస్తుతము వారికి పెన్షన్ రూపేణా రూ.28,551/- పొందుచున్నారనియు మరియు నగరపాలక సంస్థచే రూ.25,000/- ఫిక్స్‌డ్ రెమ్యూనరేషన్ క్రింద చెల్లించుచున్నారనియు వెరసి మొత్తము రూ.53,551/- అగుచున్నదనియు మరియు సదరు మొత్తము వారు పొందిన చివరి జీతము కంటే తక్కువగా ఉన్నదని తెలియజేయడమైనది.

కావున సదరు కాంట్రాక్ట్ కాలము ది.29-01-2012 నాటితో ముగిసినందున మరియు ఇప్పటి వరకు రెగ్యులర్ బయాలజిస్ట్ నియామకము జరుగనందున శ్రీ పి.వి. రామారావు, రిటైర్డు డిస్ట్రిక్ట్ మలేరియా ఆఫీసరు గారిని కాంట్రాక్ట్ పద్ధతిలో నెలకు రూ.25,000/-లు ఫిక్స్‌డ్ రెమ్యూనరేషన్ చెల్లించు ప్రాతిపదికన మరియొక 89 రోజుల కాలమునకు అనగా కాంట్రాక్ట్ ది.31-01-2012 నుండి ది.28-04-2012 వరకు పొడిగించు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.(Rc.F4-165015/2010)

8/786- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన 11 పే అండ్ యూజ్ టాయిలెట్స్ నిర్వహణ కాంట్రాక్టు ది.02.08.2011లో ముగిసియున్నందున సదరు టాయిలెట్స్‌ను వినియోగించినందుకు ప్రజల నుండి నిర్ణీత రుసుము అనగా స్నానపుశాల ఉపయోగించినందుకు మనిషి ఒక్కింటికి రూ.3/-లు, మరుగు

దొడ్డి ఉపయోగించినందుకు మనిషి ఒక్కింటికి రూ.2/-లు ఫీజులను వసూళ్లు చేసుకొని ఒక సంవత్సర కాలముపాటు నిర్వహణ చేసుకొనుటకుగాను టెండరులకు నగరపాలక సంస్థ మరుగు దొడ్లు శుభ్రం చేయు వివిధ స్వయం సహాయక పొదుపు సంఘాల సభ్యుల నుండి టెండర్లను పిలువటమైనది. ది.17.08.2011వ తేదిన వచ్చిన టెండరులలో విజయవాడ నగరపాలక సంస్థ నిర్ణయించిన ధరకన్న తక్కువ కోట్ చేసినారు, కమీషనర్ గారి ఉత్తర్వులు మేరకు ది.12.09.2011 మరియు 21.10.2011వ తేదీలలో నెగోషియేషన్‌కు పిలవటమైనది సదరు టెండరుదారులను సదరు టెండరుదారులలో హెచ్చు మొత్తములో ఆఫర్ చేసిన వారిని స్టాండింగ్ కమిటీ తీర్మానము నెం.617, తేది.05.01.2012 ప్రకారము 8 టాయిలెట్ కాంప్లెక్స్‌లను అమోదించినారు.

మిగిలిన 3 టాయిలెట్ కాంప్లెక్స్ టెండరుదారులు ది.21.10.2011 తేది నెగోషియేషన్‌లో పాల్గొని మొదటి నెగోషియేషన్‌లో కంటే ఎక్కువ పెంచియున్నామని మరియు ఆర్థికముగా వెనుకబడి ఉన్నామని, ఒక్కొక్క కాంప్లెక్స్ పీద రెండేసి కుటుంబముల వారు జీవిస్తున్నామని మరియు నీటి సమస్య కరెంటు ఇబ్బందులు ఉండుట వలన అప్‌సెట్ వాల్యూ అంత చెల్లించలేమని మరియు షెడ్యూల్ ట్రైబ్స్‌కు సంబంధించిన వారమని తెలియజేసినారు. సదరు టెండరుదారులు కార్పోరేషన్ వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ కన్న తక్కువ కోట్ చేసియున్నారు. కావును ఈ క్రింది పేర్కొనబడు టెండరులను అమోదించు నిమిత్తము స్థాయీ సంఘం వారి ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది.

| సి. నెం. | టాయిలెట్ కాంప్లెక్స్ పేరు | అఫర్ చేసిన టెండరుదారుని పేరు | కార్పోరేషన్ వారి అప్‌సెట్ వాల్యూ | అఫర్ చేసిన మొత్తము |
|---|---|---|---|---|
| 1 | ఏలూరు లాకులు | కన్యాకుమారి ఎరుకుల స్కావెంజర్స్ వర్కర్స్ వెల్‌ఫేర్ సొసైటి | రూ.4,46,776/- | రూ.3,60,000/- |
| 2 | టాక్సీ స్టాండ్, అర్.టి.సి. బస్ స్టాండ్ వద్ద | కన్యాకుమారి ఎరుకుల స్కావెంజర్స్ వర్కర్స్ వెల్‌ఫేర్ సొసైటి | రూ.2,29,216/- | రూ.1,69,000/- |
| 3 | విజయ డైరీ పార్లర్ సెంటర్ | నవీన స్వయం సహాయక పొదుపు సంఘం | రూ.4,44,556/- | రూ.3,65,501/- |

(Rc.F9-1383963/2011)

9/787- సెక్రటరీ, క్రిష్టియన్ డైనమిక్ సర్వీసు సొసైటీ, భవానీపురం వారు వారి యొక్క దరఖాస్తు తేది: 27-9-2011 నందు తాము అసెస్‌మెంట్ నెం.3008/80 (Old) 90122 (New) గల ఆస్థికి చెందిన బిల్డింగ్ నందు మొదటి అంతస్తు నందు వారు నివసించుచున్నారనియు మరియు గ్రౌండ్ ఫ్లోరు నందు వాలంటరీగా 98 మంది అనాధ పిల్లలు, పేదల పిల్లలకు సంబంధించి విద్యాపరంగా, మెడికల్‌గా, వారికి కావలసిన వసతులు సమకూర్చుచూ వారికి బ్యూటీకేర్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, మగ్గం, అల్లికల పని నేర్పుతూ, మరియు పేద వారికి బడ్డీకొట్టులను ఇచ్చి, వారు ఉపాది పొందే విధంగా సామాజిక కార్యక్రమములు నిర్వహించుచున్నారనియు, మరియు AIDSకు సంబంధించి అవగాహన కార్యక్రమములు మొదలగు ఛారిటబుల్ మరియు సామాజిక కార్యక్రమములు నిర్వహించుచున్నారని సదరు పై తెల్పిన అసెస్‌మెంటుకి సంబంధించి గ్రౌండ్ ఫ్లోర్‌నకు ఆస్థి పన్ను మినహాయింపు యివ్వవలసినదిగా కోరినారు.

ఈ విషయములో స్థాయీ సంఘము వారికి తెలియజేయునదేమనగా సదరు భవనమునకు అసెస్‌మెంట్ నెం.90122 (New)నకు యమ్.ప్రభాకర్ గారి పేరున ది.1-4-2011 నుండి రూ.2,681/-ల నుండి రూ.5,396/-లకు పన్ను పెంచబడినదనియూ, సదరు పన్ను బకాయిలు 30-9-2011 వరకు చెల్లించియున్నారు. అదే విధముగా HMC Act 1955 Sec.202(1) (bb) ప్రకారం అన్ని బిల్డింగ్‌లు, స్థలాలు, దేవాలయములు, ఛారిటబుల్ కార్యక్రమాలకు ఉపయోగించుచున్నట్లయితే పై సెక్షను ప్రకారం ఉపయోగించుచున్న భాగంనకు ఆస్థి పన్ను మినహాయింపు యివ్వవచ్చును. 4వ వార్డు, టీచర్స్ కాలనీ భవానీపురం నందు క్రిష్టియన్ డైనమిక్

సర్వీసు వారి అసెస్‌మెంట్ నెం.3003/80 (Old) 90122 (New) నకు విధించిన ఆస్థి పన్ను అర్థ సంవత్సరమునకు ప్రాపర్టీ టాక్సు మొత్తము రూ.5,396/-లు కలదు. అందులో జనరల్ టాక్సు రూ.2,358/-లు మినహాయింపుచేస్తూ, సర్వీసు టాక్సు అర్థ సంవత్సరమునకు రూ.3,038/-లు HMC Act 1955 Sec.2002 (1) (bb) ప్రకారం ది.1-4-2011 నుండి వసూలు చేయుటకు అనుమతించుటకుగాను స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.A1-151013 / 2011)

10/788- శ్రీ యల్.కృష్ణం రాజు అను ఎక్స్-సర్వీసుమెన్ వారు ది.07-10-2011 నందు గల దరఖాస్తులో ఎక్స్ సర్వీసుమెన్‌గా కార్పోరేషన్ పరిధిలో గల తన ఆస్థికి పన్ను మినహాయింపు అర్హత కలిగియున్నందున, 1వ వార్డు, డోర్ నెం.1-3/24-65 నందు గల అసెస్‌మెంట్ నెం.7348 (New) కు సంబంధించి యింటి పన్ను మినహాయింపు యివ్వవలసినదిగా కోరియున్నారు. దానితోపాటు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్, కృష్ణా జిల్లా వారి లేఖ కూడా జతపరచియున్నారు.

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంటు (T.C) డిపార్టుమెంటు, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు జి.ఓ.యం.యస్. నెం.83, యం.ఏ., ది.15-3-1997 యందు ఎక్స్-సర్వీసుమెన్‌లకు ఆస్థి పన్ను మినహాయింపు యివ్వవలసినదిగా ఉత్తర్వులు యిచ్చియున్నారు. సదరు జి.ఓ.ను ది.22-05-97 నాటి కార్పోరేషన్ సమావేశము నందు రికార్డు చేసియున్నారు. జి.ఓ. అమలునకు ప్రభుత్వము వారు ఈ క్రింది అర్హతలు నిర్ధేశించియున్నారు.

1. మాజీ సైనికులయినచో సదరు నివాసములో ఎక్స్-సర్వీసుమెన్ గానీ, వారి భార్య గానీ, విధి నిర్వహణలో ఉన్న సైనిక సిబ్బందిగానీ స్వంతముగా నివసించు చుండవలయును. సరిహద్దులలో పనిచేయుచున్న సైనికుల తాలూకు యిండ్లలో వారి కుటుంబము మాత్రమే నివసించుచుండవలయును.
2. మాజీ సైనికులయిననూ విధి నిర్వహణలో ఉన్న సైనికులుగా పనిచేయుచున్న వారైననూ ఒక నివాసమునకు మరియు నివేశన స్థలములకు మాత్రమే ఆస్థి పన్ను మినహాయింపు వర్తించును.
3. మిలటరీ యింజనీరింగ్ సర్వీసులోని వారికి 20 శాతము నీటి సరఫరా ఛార్జీలలో మినహాయింపు వర్తించును.

పై మినహాయింపులు ది.15-03-1997 నుండి వర్తించును.

సదరు జి.ఓ.లోని నిబంధనల ప్రకారము తనకు అర్హత కలిగియున్నందున యింటి పన్ను మినహాయించవలసినదిగా శ్రీ యల్. కృష్ణం రాజు గారు ఎక్స్-సర్వీసుమెన్ (Ex-Servicemen Identity Card No.13978356W, Rank NAIK/AA (TS), District Sainik Welfare Office Registration No.AP-10/005294 in Defense Army Medical Corps (AMC) గారు వారి అర్జీలో కోరియున్నందున, మరియు వార్డు నెం.1, అసెస్‌మెంట్ నెం.646D / 95 S (Old) 7348 (New) గల యింటిలో అర్జీదారుడు మాత్రమే నివాసము ఉంటున్నందుననూ, యింటి పన్ను బకాయిలు ది.31-3-2012 వరకు చెల్లించినందుననూ, మరియు వారికి చెందిన మరియే యితర యింటికి ఆస్థి పన్ను మినహాయింపు యిచ్చి యుండనందున, పై ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఆస్థి పన్ను అర్థ సంవత్సరమునకు వర్తించు రూ.541/-లు మినహాయింపు ది.1-10-2012 నుండి ఉత్తర్వులు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి నిర్ణయము కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది (ఆర్.సి.ఎ2-152663 / 2011).

11/789- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 32వ వార్డు నందు అసెస్మెంటు నెం.38486B/2B (పాతది), 626301 (క్రొత్తది) గల ఆస్థిదారు అయిన శ్రీ ఎ.జ్ఞానదేవరెడ్డి గారు తాను మాజీ సైనికోద్యోగి అయి వున్నందున ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారము ఆస్థి పన్ను మినహాయింపు యివ్వవలసినదిగా కోరుచూ అర్జీ దాఖలు చేసియున్నారు.

సదరు అర్జీపై విచారణ జరుపగా శ్రీ ఎ.జ్ఞానదేవరెడ్డి మాజీ సైనికోద్యోగి అయి ఉండి స్వయముగా సదరు అసెస్మెంటు నెం.38486B/2B (పాతది) 626301 (క్రొత్తది) గల ఇంటిలో తన కుటుంబముతోసహా నివశించుచున్నట్లు తేలినది. అర్జీదారు శ్రీ ఎ.జ్ఞానదేవరెడ్డి గారు తనకు ఈ ఒక్క ఆస్థి మాత్రమే కలదని డిక్లరేషన్‌లో ధృవపరచినారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే జారీ చేయబడిన జి.ఓ. ఎం.ఎస్. నెం.83 M.A., dt.15-03-1997 ప్రకారము మాజీ సైనికోద్యోగులకు, మరణించిన మాజీ సైనికుల భార్యలకు మరియు సర్వీసులో వున్న సైనికోద్యోగుల కుటుంబములకు వారు నిర్మించుకొన్న గృహములలో స్వయముగా నివశించుచున్న ఒక గృహమునకు మాత్రమే ఆస్థి పన్ను మినహాయించుటకుగాను ఉత్తర్వులలో పేర్కొనియున్నారు.

కావున, సదరు ఆస్థి పన్ను అసెస్మెంటు నెం.38486B/2B (పాతది) 626301 (క్రొత్తది) గల ఆస్థికి ది.01-04-2012 అర్థ సంవత్సరము నుండి ఇంటి పన్ను రూ.1021/-లు మినహాయింపు ఇచ్చుటకు ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు వుంచడమైనది.
(ఆర్.సి.ఎ12-169915 / 11)

12/790- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 32వ వార్డు నందు అసెస్మెంటు నెం.39038/7 (పాతది) 625833 (క్రొత్తది) గల ఆస్థిదారు అయిన శ్రీ తాడేపల్లి చంద్రశేఖర్ గారు తాను మాజీ సైనికోద్యోగి అయి వున్నందున ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారము ఆస్థి పన్ను మినహాయింపు యివ్వవలసినదిగా కోరుచూ అర్జీ దాఖలు చేసియున్నారు.

సదరు అర్జీపై విచారణ జరుపగా శ్రీ తాడేపల్లి చంద్రశేఖర్ గారు మాజీ సైనికోద్యోగి స్వయముగా సదరు అసెస్మెంటు నెం.39038/7 (పాతది) 625833 (క్రొత్తది) గల ఇంటిలో తన కుటుంబముతోసహా నివశించుచున్నట్లు తెలియచేసియున్నారు. అర్జీదారు శ్రీ తాడేపల్లి చంద్రశేఖర్ గారు తనకు ఈ ఒక్క ఆస్థి మాత్రమే కలదని డిక్లరేషన్‌లో ధృవపరచినారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే జారీ చేయబడిన జి.ఓ. ఎం.ఎస్. నెం.83 M.A., dt.15-03-1997 ప్రకారము మాజీ సైనికోద్యోగులకు, మరణించిన మాజీ సైనికుల భార్యలకు మరియు సర్వీసులో వున్న సైనికోద్యోగుల కుటుంబములకు వారే స్వయముగా నివశించుచున్న ఒక గృహమునకు మాత్రమే ఆస్థి పన్ను మినహాయించుటకు అవకాశము కలదు.

కావున, సదరు ఆస్థి పన్ను అసెస్మెంటు నెం.39038/7 (పాతది) 625833 (క్రొత్తది) గల ఆస్థికి ది.01-10-2011 అర్థ సంవత్సరము నుండి ఇంటి పన్ను రూ.371/-లు మినహాయింపు ఇచ్చుటకు ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు వుంచడమైనది.
(ఆర్.సి.ఎ12-151165 / 11)

13/791- శ్రీ సి.హెచ్. బాబూరావు, రిటైర్డు బిల్లు కలెక్టర్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.24-12-2011 నుండి ది.07-01-2012 వరకు తాను ట్రీట్‌మెంటు నిమిత్తము డా.రమేష్ కార్డియాక్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ లిమిటెడ్, విజయవాడ నందు ఇన్‌పేషెంటుగా చేరి "CAD Old IWMI PC to LAD Fair LV Systolic function CAG CTVD" కు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.1,66,854/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతోపాటు బిల్లులను స్క్రుటినీ నిమిత్తము డైరెక్టరు, మెడికల్ ఎడ్యుకేషన్, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ నెం.L.Dis.No.8422(1)/MA-B/2012, Dt.16-02-12 నందు శ్రీ సి.హెచ్. బాబూరావు, రిటైర్డు బిల్లు కలెక్టర్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.1,66,754/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.11.5.2006, జి.వో.యం.యస్. నెం.105,

హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9.4.2007 మరియు జి.వో.యం.యస్. నెం.397, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.14.11.2008 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక డైరెక్టరు, మెడికల్ ఎడ్యుకేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.1,66,754/-లను (ఒక లక్ష అరవై ఆరు వేల ఏడు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటుగా శ్రీ సి.హెచ్. బాబూరావు, రిటైర్డు బిల్లు కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-103797 / 2012).

14/792- శ్రీ యస్.కన్నారావు, ఆఫీసు సబార్డినేట్ వారు తన అర్జీ ది.14-12-2011 నందు తన భార్య అయిన శ్రీమతి యస్.దుర్గమ్మకు ది.30-10-2011 నుండి ది.05.11.2011 వరకు ట్రీట్‌మెంటు నిమిత్తము యన్.ఆర్.ఐ. మెడికల్ కాలేజ్ మరియు జనరల్ హాస్పటల్, గుంటూరు నందు చేరి "Diabetic mellitus Type-II" కు సంబంధించిన ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.48,672/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం. 57/MR/G6/11, Dt.10-02-12 నందు శ్రీ యస్.కన్నారావు, ఆఫీసు సబార్డినేట్ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.36,442/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.&F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007, జి.వో.యం.యస్.నెం.68, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.28-03-11ల ననుసరించి సిఫార్సు చేసినారు.

